నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 15 | మార్చి | 2024 | పేజీలు : 10



## నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

మెగా జాబ్ మేళాలో పాల్గొంటున్న 3వేలకు పైగా వివిధ ప్రముఖ కంపెనీలు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



2 లో



# 'డబుల్' దళారులు

మానుకోటలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అమ్మకాలు

పేదోలన్ని లబ్ధి పొంది విచ్చలవిడిగా డబల్ బెడ్ రూమ్ఇల్లు అమ్మకాలు

15 నుండి 25 డబల్ బెడ్రూమ్స్ ఇండ్లు అమ్మకాలు

ఒక్కొక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లుకి 5 నుంచి 12 లక్షల వరకు భేరాసారాలు

లబ్ధి పొందిన వాళ్ళమంటూ, చుట్టాలు, బంధువుల ముసుగులో ఉంటున్న కొనుగోలు చేసిన వాళ్లు

జిల్లాలో ఇదంతా జరుగుతున్న పట్టించుకోని అధికారులు



మహబూబాబాద్, టౌన్, మార్చి14, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లాలలోని నేను పేదవాడిని చూపిడబల్ బెడ్ రూమ్ ఇల్లు లబ్ధి పొంది ఆ తరువాత డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను బేరసారాలు కుదిరించు కుంటున్నారని కొన్ని ఇల్లు ఆల్రెడీ అమ్ముడుపోయాయని ఆ నోట ఈ నోట కూడా కూస్తు న్నారు. అసలు విషయానికి వస్తే మహబూబాబాద్ జిల్లాలోని గుమ్మడూరు ప్రాతము శివారులో డబల్ బెడ్ రూమ్స్ ఇల్లు నిర్మించిన విషయం తెలిసిందే. అయితే ఆ డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించిన ప్రాంతంలో మొత్తం 25 బ్లాకులు ఉండాగా ? ఒక్కొక్క బ్లాక్లో ఎనిమిది రూముల చొప్పున 200 రూమ్స్ ఉన్నాయి. అసలు డబల్ బెడ్ రూమ్స్ ఇల్లు గత ప్రభుత్వం లో బిఆర్ఎస్ హయాంలో ఇచ్చిన విషయం తెలిసిందే కానీ దరఖాస్తులు చేసుకున్న పేదవారిని గుర్తించి అసలు అర్హులైన వారికి ఇచ్చారని అన్నారు అందులో అసలు లబ్ధి పొందిన పేదవాళ్లు మాత్రమే కాదండోయ్ బడా మిగతా 2లో..

---

## జీడబ్ల్యూఎంసి కమిషనర్‌గా అశ్విని తానాజీ వాకడే

వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్‌ను బల్దియాకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు



వరంగల్ టౌన్, మార్చి 14, సూర్య న్యూస్: జీడబ్ల్యూఎంసి కమిషనర్గా అశ్విని తానాజీ వాకడేను నియ మిస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వు లు జారీ చేసింది. వరంగల్ జిల్లా అ దనపు కలెక్టర్‌గా విధులు నిర్వహి స్తున్న అశ్విని తానాజీ వాకడే ను బల్దియా కమిషనర్గా బదిలీ చేశారు.

# టీఎస్ కాదు టీజీ





తెలంగాణ ప్రజల ఆకాంక్ష, ఆత్మగౌరవం మేరకు టీజీ పదాన్ని తీసుక వచ్చాం

రిజిస్ట్రేషన్ అయ్యే ప్రతి వాహనం టీజీ పేరు మీద అవుతుంది

తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



2 లో



## రైతులకు సాగునీటి తిప్పలు

ఎండుతున్న పంటలు

ఆకేరు వాగులో జేసీబీలతో గుంతలు

నెలరోజులకు నీరందటం కష్టమేనా?

ప్రశ్నార్థకంగా ఆకేరు పరివాహక వరి సాగు

8 లో



## టీఎస్ కాదు టీజీ

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 14, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు వాహనాల రిజిస్ట్రేషన్లకు టీఎస్‌కు బదులుగా టీజీ అనే పదాన్ని తీసుక రావడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జూన్ 2 ఆవిర్భావ తేదిన కేంద్ర ప్రభుత్వం వాహనాలకు టీజీ అని గెజిట్ ఇచ్చిందని చెప్పారు. ఐఎఎస్ అధికారుల ఐడి కార్డులుగాని,ఇతరత్రా కేంద్రం గుర్తించిన ప్రతి అంశానికి సంబంధించి టీజీ అని ఉంటుందన్నారు. ఒక రవాణా శాఖ కు మాత్రం ఏ ఉద్దేశమో కాని గత ప్రభుత్వం అనాడు 17 రోజుల తదుపరి తిరిగి ప్రభుత్వం నుంచి మళ్లీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి టీఎస్ గా మార్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత క్యాబినెట్ తీర్మానం మేరకు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి కి రాష్ట్ర ప్రభుత్వం తరపున క్యాబినెట్ శాసన సభ తీర్మానాలను అందచేసినట్లు తెలిపారు. దానికి అనుగుణంగా కేంద్రం నుండి అనుమతులు వచ్చాయన్నారు. టీఎస్‌కు బదులుగా టీజీగా అనుమతిస్తూ గెజిట్ గురువారం జారీ చేసిందన్నారు. గురువారం సాయంత్రం నాలుగు గంటల నుండి శుక్రవారంనుండి రిజిస్ట్రేషన్ అయ్యే ప్రతి వాహనానికి టీజీ పేరు మీద రిజిస్ట్రేషన్ అవుతుందన్నారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించాలని, ఇది పార్టీ నిర్ణయం కాదన్నారు.ఈ నిర్ణయం వ్యక్తిగతంగా తీసుకున్నది కాదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష , ఆత్మగౌరవం మేరకు టీజీ అనే పదాన్ని తీసుకు రావడం జరిగిందన్నారు. రవాణా శాఖ తరపున అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమా వేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, డిటిసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ దళారులు




మొదటి పేజీ తరువాయి..

బాబులుకు కూడా డబల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చాయి వాటిని లబ్ది పొంది బేరాసారాలు కుదిరించుకొని అమ్ముతున్నారు ఇది ఇక్కడ జరుగుతున్న తతంగం ఒక్కొక్క డబుల్ బెడ్ రూమ్ కి 5 నుంచి 15 లక్షల వరకు భేరాసారాలు కుదిరించుకొనిఅమ్ముతున్నారు. ప్రస్తుతానికి ఐదు నుంచి 15 డబల్ బెడ్ రూములు ఇల్లు అమ్మకాలు జరిగినట్టు తెలుస్తుంది.లబ్ధి పొందిన వాళ్లు అమ్మేటప్పుడు కొనే వారితో అగ్రిమెంట్ ఒప్పందాలు చేసుకుంటున్నారు. అందులో అసలు లబ్ధి పొందిన పేదవాళ్లు కాకుండా వారి పేరు చెప్పుకొని దాన్ని కొనుగోలు చేసిన వ్యక్తులు ఇక్కడ ఉంటున్నట్టు తెలుస్తుంది వారి పేరు చెప్పుకొని లబ్ది పొందిన వారి పట్టాలు దగ్గర పెట్టుకొని వారు మా చుట్టాలే, మా బంధువులే అంటూ (మా అక్క, మా పెద్దమ్మ, మా చిన్నమ్మ)వారి ముసుగులో ఉండి మేమే ఆ లబ్ధి పొందిన వారుమే అని చెప్పుకుంటూ, లేదా ఎవరైనా అధికారులు ఎంక్వయిరీ కి వస్తే బెడ్ రూమ్ ఇళ్లకు తాళాలు వేసి వెళ్తున్నట్టు తెలుస్తుంది ఇక్కడ ఇంత తతాంగం జరుగుతున్న డబల్ బెడ్ రూమ్ ఇల్లులు ఇచ్చి సంవత్సరం పైన అవుతున్నజిల్లాలోని పట్టించుకోకుండాఅధికారులు ఉన్నారని తెలుస్తుంది. అసలు నేను పేదోన్నిఅని లబ్ధి పొంది ఎవరైతే అమ్మకానికి పెట్టారో వారి దగ్గర నుండి అట్టి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ని తీసుకొని మరియు ఇప్పుడు కొనుగోలు చేసిన వారి పైన మీరు అమ్మిన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఒకవేళ లబ్ది పొంది ఉంటే వారి దగ్గర ఎలాంటి పట్టా కాగితాలు ఉన్నాయా? లేకపోతే లబ్ధి పొందిన వారు ఎక్కడుంటున్నారు? డబల్ బెడ్ రూమ్ ఇండ్లకుపట్టాలిచ్చి సంవత్సరంల పైన అవుతున్న అసలు ఇచ్చిన ఇన్ని రోజుల నుంచి లబ్ధి పొందిన వారు ఎందుకు రావడం లేదు? అనే విషయాన్ని అధికారులు ఒకటికి పదిసార్లు ఆలోచించాల్సిన అవసరం ఉంది లబ్ధి పొందిన లబ్ధిదారుడు లేని పక్షంలో అట్టి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పుడున్న ప్రభుత్వం మరియు అధికారులు గుర్తించి అసలైనపేదోనికి ఆడబల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చే విధంగా చూడాలని అక్కడ లబ్ధి పొందిన పేదవాళ్లు అధికారులను కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

## సెక్టోరియల్ అధికారుల విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి



జనగామ అర్బన్, మార్చి 14, సూర్య న్యూస్: రానున్న పార్లమెంట్ ఎన్నికల లో సెక్టోరియల్ అధికారులు విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాబోవు పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని సెక్టోరియల్ అధికారులకు ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్, ఎన్నికల విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి సంఘటనలు జరుగకుండా ఎన్నికల నిర్వహణను పకడ్బందీ చేపట్టాలని కలెక్టర్ సెక్టోరియల్ అధికారులను ఆదేశించారు. రూట్ మ్యాప్ లను ఏర్పాటు చేసుకోవాలని, విధులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సెక్టో రల్ అధికారుల పరిధిలో ఉన్నపోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని, ఎన్నికల నిబంధనల మేరకు వసతుల కల్పన కు చర్యలు తీసుకోవాలని అన్నారు. వనరలబుల్, క్రిటికల్ (సమస్యాత్మకమైన ప్రాంతాలు)లను ముందుగా గుర్తించి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాచర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో ఎన్నికల నిర్వహణను అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. సోషల్ మీడియాలలో అసత్య ప్రచారాలు, తప్పుడు సమాచారం ఇవ్వకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద, ఈవీఎంల తరలింపులలో ఆర్మ్డ్ ఫోర్స్ తదితర పోలీసు విభాగాల సిబ్బంది సహకారం తీసుకోవాలన్నారు.ప్రతీ ఒక్క ఉద్యోగి మోడల్ ఆఫ్ కండక్ట్ కిందకు వస్తారని అందుకు అనుగుణంగా ఎన్నికల సంఘం సూచనలు, ఆదేశాల మేరకు అందరూ విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. నోటిఫికేషన్ వెలువడినప్పడి నుండి ఫలితాలు ప్రకటించే వరకు ప్రతి పనిలోనూ సెక్టోరియల్ అధికారుల పాత్ర ప్రధానమైనదిగా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్ , రోహిత్ సింగ్ , డిసిపి సీతారాం, జనగామ, స్టేషన్ ఘన్ పూర్ ఆర్డీఓలు కొమరయ్య, వెంకన్న, జిల్లా సెక్టోరల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




### నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను

## సద్వినియోగం చేసుకోవాలి

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 14, మేజర్ న్యూస్: హనుమకొండలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో ఈనెల 16వ తేది శనివారం ఉదయం 10 గంటలకు మెగా జాబ్ మేళా ను నిర్వహి స్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వరంగల్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో టియంఐ ఫౌండేషన్ ట్రస్ట్ వారి సహకారంతో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హనుమకొండలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో ఉదయం 10 గంటలకు నిర్వహించే మెగా జాబ్ మేళాలో సుమారు 3 వేలకు పైగా వివిధ ప్రముఖ కంపెనీలు పాల్గొన్ని ఉద్యోగ నియామ కాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా లో పాల్గొనే యువత కనీసం 10వ తరగతి పాసై ఉండాలని తెలిపారు. మెగా జాబ్ మేళాలో పాల్గొనే యువత ముందుగా ఛ్టీ.జూ్ఢ/ ఝజూౌటఝ సైట్ ద్వారా తమ వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిరుద్యోగ యువత జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపు నిచ్చారు.

## ఆర్టీసీ డ్రైవర్ మృతికి కారకుల నలుగురి అరెస్టు



దామెర సూర్య(మేజర్ న్యూస్) మంగళవారం రాత్రి కరెంట్ షాక్ గురై ఆర్టీసీ డ్రైవర్ మేరుగు సంపత్ మృతికి గల నలుగురు కారకుల ను గురువారం అరెస్టు చేసి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ దామెర పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంగళవారం రాత్రి మండల కేంద్రానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ మేరుగు సంపత్ అడవి పందులను పట్టుకునేందుకు అమర్చిన విద్యుత్ వైర్లు తగిలి షాక్ తో మరణించారు. మృతుడి తో పాటుగా పిడిశెట్టి సహోదర్ కలసి వచ్చి సంపత్ షాక్ తో మృతి చెందగా సహోదర్ పరారీలో ఉన్నాడని అతని కోసం గాలింపు చేపడుతున్నామని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. ఈ నేపథ్యంలో ట్రైనీ ఐపీఎస్ అధికారి శుభం నగారాలె ఘటనకు సంబంధించి విచారణ చేపట్టి నిందితులైన ఏ1 బిజిలి రవి, ఏ2 పోతుల కుమారస్వామి,ఏ3 దామెరుప్పుల ఐలేశొ,ఏ4 తాత కొమరయ్య లను గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ సిఐ రంజిత్ రావు,దామెర ఎస్సై కొంక అశోక్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే




మహబూబాబాద్, రూరల్, మార్చి14, మేజర్ న్యూస్ (సూర్య): 22వ వార్డు కంకర బోర్డులోని హిందూ స్మశాన వాటిక లో 14వ ఆర్థిక సంఘం నిధులు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే డా. భూక్యా మురళినాయక్, మరియు మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి.మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, డి ఇ ఉపేందర్ , సీపీఐ ఫ్లోర్ లీడర్ స్థానిక కౌన్సిలర్ అజయ్ సారథి, బి విజయ్ సారథి, ఘనపురపు అంజయ్య, చైల్ వెల్ఫేర్ చైర్పర్సన్ నాగవాని, కౌన్సిలర్లు సలీం, పోతురాజు రాజు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మాధవపెద్ది వెంకట్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## దళిత క్రైస్తవురాలు బొడ్డు సునీతకే టికెట్ ఇవ్వాలి

హనుమకొండ టౌన్, మార్చి 14, మేజర్ న్యూస్:వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ దళిత క్రైస్తవరాలు బొడ్డు సునీత కే ఇవ్వాలని జన్ను వందన అన్నారు.గురువారం బాలసముద్రం హయగ్రీవ చారి గ్రౌండ్ సమీపములోని ఓ ప్రైవేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జన్ను వందన మాట్లాడుతూ బొడ్డు సునీత ఎన్నో సంవత్సరాల నుండి క్రైస్తవుల పక్షాన నిలబడి,అనేక పోరాటాలలో భాగస్వామ్యం అయ్యి ప్రజల మన్ననలు పొందరూ,అంతే కాకుండా శిధిల వ్యవస్థలో ఉన్న చర్చి లకు వారు వారి సొంత డబ్బులతో మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు అన్నారు. నిరుపేదలకు వారు నిత్యం దుప్పట్లు పంపిణీ చేసేవారు, దళిత క్రైస్తవులకు దళిత నాయకురాలు కావాలని వారు సందర్భంగా డిమాండ్ చేశారు. వరంగల్ పార్లమెంట్ లో ఉన్న అన్ని నియోజకవర్గాలలో ఇటీవల పాస్టర్స్, క్రైస్తవులు ఆధ్వర్యంలో సమావేశాలు కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది అన్నారు. దళిత క్రైస్తవులు చాలా నిరాశగా ఉన్నారని వరంగల్ పార్లమెంట్ సీటు దలిత క్రైస్తవులకు కేటాహించాలి అని వారు డిమాండ్ చేశారు. క్రైస్తవుల పూర్తి మద్దతు బొడ్డు సునీత కే ఉంటుంది అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మానస,స్వరూప, రమ్య,పావని,రజిత,సునీత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వమే మన మతం

### ప్రజలు మతసామరస్యం పాటించాలి

### ఎస్ఐ వంశీధర్



కేసముద్రం, మార్చి 14, మేజర్ న్యూస్ (సూర్య): మనమంతా మానవులం, మానవత్వమే మన మతం అని కేసముద్రం ఎస్ఐ ఎం. వంశీధర్ అన్నారు.ఎస్ఐ వంశీధర్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు వివిధ మతాల ప్రతినిధులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ వంశీధర్ మాట్లాడుతూ.. అన్ని మతాల ప్రజలు మతసామరస్యంతో కలిసి మెలిసి ఉండాలని, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని తెలిపారు. కాగా సమావేశానికి హాజరైన మత పెద్దలు ఎస్ఐ వంశీదర్ ను శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో వివిధ మతాల మత పెద్దలు ఓలం శ్రీనివాస్, పొదిల నరసింహారెడ్డి,గాంతి వెంకట్ రెడ్డి, షేక్ మహమ్మద్ అలీ,పిల్లి కుమారస్వామి,ఎలుక ప్రభు జీవన్, అప్పాల పేతురు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్



కిసముద్రం,మార్చి 14, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గురువారం కేసముద్రం మండలం,అమీనాపురం గ్రామంలోని శ్రీ భూనీల సమేత శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ మాట్లాడుతూ...ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని వెంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, పార్టీ మండల కోశాధికారి చిదురాల వసంతరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

# మానుకోటలో రేవంత్ రెడ్డి పాలాభిషేకం




మహబూబాబాద్, రూరల్, మార్చి14, మేజర్ న్యూస్ (సూర్య):మానుకోట పట్టణం కేంద్రంలో బుధవారం ఉదయం నెహ్రూ సెంటర్ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఫ్లెక్సీ కి ఆర్యవైశ్య సంఘం మహబూబాబాద్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి అనంతరం పాలాభిషేకం నిర్వహించారు. ఆర్యవైశ్య లు మరియు ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు నాళ్ళ నరసింహారావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆర్యవైశ్యుల్ని ఓటు బ్యాంక్ అనే ఉపయోగించుకున్నారు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఆర్యవైశ్య కార్పొరేషన్ నిన్నటి క్యాబినెట్లో ఆమోదం పొందడం చాలా ఆనందంగా ఉన్నదని ఈ కార్పొరేషన్ ప్రకటించడం వలన ఆర్యవైశ్యులకు పేదలకు చాలా చేయూతను ఇచ్చినట్టని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు ఆర్య వైశ్యులు ఎప్పటికీ అందరి మేలుకోవే వారేనని ఆర్య వైశ్యులు వ్యాపార రంగంలోనే ఉండి ప్రతి ఒక్కరికి సహాయము చేసేవారేనని వీరిని ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ వల్లనే సాధ్యమైందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే కార్పొరేషన్ ప్రకటించడం ఆర్యవైశ్యులందరూ కాంగ్రెస్ పార్టీ వెంటే ఉంటారని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మహబూబాబాద్ ఆర్యవైశ్య సంఘానికి ఒక ఎకరం ప్రభుత్వ భూమి అలాగే వాసవి భవన్ కట్టుకోవడానికి నిధులు ప్రభుత్వం నుండి వచ్చే విధంగా చేస్తానని హామీ ఇవ్వడం దానిని త్వరగా నెరవేర్చాలని మహబూబాబాద్ ఆర్యవైశ్య సంఘం నాయకులు కోరినారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు వొల్లాల సాయి కృష్ణ ప్రతాపని పాండురంగయ్య చిదర వీరన్న జంగాల సదాశివుడు భువనగిరి గిరిధర్ గుప్తా చిదిరాల ఉమా శంకర్ ఆర్యవైశ్య మహిళా నాయకురాలు శ్రీరామ్ మంజుల సోమ సుమతి గెల్లి ఇందిర మరియు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు

## కేజీబీవీ వేలేరు విద్యార్థులు



వేలేరు మార్చి 14 సూర్య న్యూస్: వేలేరు మండల కేంద్రం లోని ఈనెల 12వ తేదీన హన్మకొండ జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలికల సాఫ్ట్ బాల్ సెలక్షన్స్ ట్రయల్స్ లో పాల్గొని అత్యంత ప్రతిభను కనబరిచి కేజీబీవీ వేలేరు విద్యార్థులు సిహెచ్.స్రవంతి, కే.కీర్తనలు ఈనెల 14 నుంచి 16వ తేదీల్లో అదిలాబాద్ జిల్లాలోని నేరేడుకొండ కేజీబీవీ పాఠశాల గ్రౌండ్స్ లో జరిగే 8వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ సాఫ్ట్బాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్రవంతి తెలిపారు. ఈ సందర్భంగా డిస్టిక్ జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ సునీత మరియు పాఠశాల సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయుని కిరణ్మయి విద్యార్థినులను అభినందించారు.

# మంచి నీళ్లు లేక పల్లెలకు వెక్కిళ్ళు



## ఇబ్బందులు పడుతున్న ప్రజలు

## శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజల వేడుకోలు

మంగపేట, మార్చి 14, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట మండలంలోని పలు గ్రామాల్లో మంచి నీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ నీళ్ల సైతం సరిగా రాకపోవడంతో బిందలు పట్టుకుని పడిగాపులు కాచే పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాజుపేటలోని ఎస్ సీ కాలనీలో మంచి నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలం సంభవించడంతో భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయి. ప్రతీ ఏటా నీళ్ల సమస్యతో ఇబ్బందులు పడుతున్నప్పటికి సంబంధిత అధికారులు తాత్కాలికంగా పరిష్కరించి చేతులు దులుపుకొంటున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవి ప్రారంభంలోనే నీళ్ల కోసం ఇబ్బందులు పడితే రానున్న రోజుల్లో గడ్డు పరిస్థితి ఏర్పడి నీళ్ల తండ్లాట తప్పదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి మంచి నీటికి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

### మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నిమ్మగడ్డ ప్రవీణ్

-మంచి నీళ్ళు లేక రాజుపేటలోని ఎస్ సీ కాలనితో పాటు పలు గ్రామాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి శాశ్వత పరిష్కారం మాత్రం చూపడం లేదు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి మంచి నీటి సమస్య పరిష్కరించాలి.

## బియ్యం నిత్యావసర సరుకులు వితరణ



మంగపేట, మార్చి 14, సూర్య (మేజర్ న్యూస్):మంగపేట మండలం నర్సింహాసాగర్ గ్రామ పంచాయతీలోని శనగకుంట లో పెద్దల దేవేందర్ ఇల్లు ఇటీవలే అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలి పోగా విషయాన్ని తెలుసుకున్న ప్రజా సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుడివాడ శ్రీహరి గురువారం భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం భూపాలపల్లి జిల్లాకి చెందిన శ్రీ సత్యసాయి సేవ సంస్థ సహాయంతో 25 కేజీల బియ్యం, వంటపాత్రలు, దుప్పట్లు, నిత్యవసర వస్తువులు అందజేశారు. కార్యక్రమం లో శ్రీ సత్యసాయి సేవా సంస్థ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు సిహెచ్ మల్లారెడ్డి, కన్వీనర్ రవీందర్, ఐటీ కన్వీనర్ ఉమామహేశ్వర్, ప్రజా సేవ చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ , చిట్టిమల్ల సమ్మయ్య, నూతిలకంటి ముకుందం, నరసింహులు పిల్లల మర్రి వేణు, ఆక తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి స్నేహితుల చేయూత



గణపురం మార్చి 14 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రానికి చెందిన మండ దుర్గయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుమారుడి స్నేహితులు వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా గురువారం మిత్రుడు మండ కరుణాకర్ ను చిన్ననాటి స్నేహితులు పరామర్శించి 25 వేల రూపాయలు , 50 కేజీల బియ్యాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో దండుగుల అశోక్, పాశికంటి రామకృష్ణ, జగన్, బోళ్ల శ్రీకాంత్, ఓరుగంటి వెంకటేష్, దుర్గం నరేష్, నాగరాజు, ప్రభాకర్, రామచందర్, నరేష్ ,శేఖర్, నీలకంఠం, ఉమర్ ,అశోక్, అజిత్, సుమన్, రాజు ,రమేష్, మధుకర్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాహించాలి

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల బిక్షపతి



హనుమకొండ టౌన్, మార్చి 14, మేజర్ న్యూస్ : వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ మహిళలకు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల బిక్షపతి అన్నారు. గురువారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బిక్షపతి మాట్లాడుతూ 33 శాతం మహిళలకు చట్ట సబలల్లో రిజర్వేషన్ కల్పిస్తా అని ప్రియాంక గాంధీ మాట ఇచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తున్న తరుణంలో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ మహిళా లోకానికి కేటాయించి మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధిని చాటుకోవాలని ఎఐసిసి, టిపిసిసి పెద్దలను కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ముధంగి రఘు, జిల్లా నాయకుడు రాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## గ్రామాల్లో సీసీ రోడ్ల జాతర

## ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మంగపేట, మార్చి14, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట మండలంలో సీసీ రోడ్ల జాతర కొనసాగుతోంది. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చొరవతో మంజూరు అయిన సీసీ రోడ్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభిస్తున్నారు. దీనిలో భాగంగా బోర్ నర్సాపురంలో 15 లక్షల రూపాయలు, బుచ్చంపేటలో 15 లక్షల రూపాయలు, ధోమెడలో 5 లక్షలు, రాజుపేటలో 15 లక్షలు, నర్సింహ సాగర్ లో 10 లక్షల రూపాయలతో పాటు పలు గ్రామాల్లో రోడ్లు మంజూరు కాగా సీసీ రోడ్ల పనులు ప్రారంభించినట్టు తెలిపారు. ప్రారంభించిన సీసీ రోడ్ల పనులు చక చకా కొనసాగుతున్నట్టు ఆ పార్టీ నాయకులు తెలుపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకె గ్రామాల అభివృద్ధికి మంత్రి సీతక్క ఎంతో చొరవ చూపుతున్నారని హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల అభివృద్దే ద్యేయంగా కాంగ్రెస్ పార్టీ కొనసాగుతోందని అంటున్నారు. ఎలక్షన్ సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా ఆరు గ్యారెంటీ పథకాలు సైతం తక్కువ సమయంలోనే వడివడిగా అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజల కోసం గ్రామాల అభివృద్ధి కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## పర్వతగిరి మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన




పర్వతగిరి( మార్చి 14) సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని చింత నెక్కొండ మరి యు దౌలత్ నగర్ గ్రామాలలో పని అభివృద్ధి కార్యక్రమాల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు గురువారం పర్వతగిరి మండలంలోని చింత నెక్కొండ గ్రామంలో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు ఆ తదుపరి దౌలత్నగరంలో గల నూతనంగా నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్ ను ప్రారంభించారు. ఆ తదుపరి చెరుకుం తండాలో గత కొద్ది రోజుల క్రితం అగ్ని ప్రమాదంలో కాలిపోయిన పూరి గుడిసెలను పరామర్శించి కుటుంబాలను ఓదార్చారు. వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాలకు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు మండల నాయకులు జాటోతు శ్రీనివాస్ నాయక్ పల్లెపాటి శాంతిరథన్ రావు జడ్పిటిసి సింగిలాల్ పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర పిన్నింటి సునీల్ రావు సురేందర్రావు రామచందర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

### ఇన్విజిలేటర్లు, పరీక్షా కేంద్రాల చీఫ్

### సూపరింటెండెంట్‌లతో సమీక్ష

భూపాలపల్లి సూర్యప్రతినిధి మార్చి 14 మేజర్ న్యూస్: ఈ నెల18 నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు జరుగనున్న 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో 10వ తరగతి పరీక్షల నిర్వహణపై ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్ లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూజిల్లాలో 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 20 పరీక్షా కేంద్రాలలో 11 మండలాలకు చెందిన 3,547 మంది విద్యార్థులుపదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నారని చెప్పారు. పరీక్షలు ఉదయం.9:30 నుండి మద్యాహ్నం12:30 వరకు జరుగుతాయని చెప్పారు. విద్యార్థులను ఒక గంట ముందు నుండే పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తారని, చివరి నిమిషం వరకు వేచియుండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లపై సంబంధించిన అధికారులు ధ్రువీకరణ నివేదికలు అందచేయాలని తెలిపారు.20 పరీక్షా కేంద్రాలకు గాను 20 మంది చీఫ్ సూప రింటెండెంట్లు, 20 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 20 మంది సిట్టింగ్ స్క్వాడ్లను నియమించామని అలాగే 200 మంది ఇన్విజిలేటర్లు పరీక్షలలో విధులు నిర్వహించనున్నారని చెప్పారు. ముగ్గురు సెంటర్ కస్టోడియన్లు, ఇద్దరు రూట్ ఆఫీసర్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 10 వర తరగతి పరీక్షల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రారంభం నుండి ముగిసే వరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా పరిక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పరీక్షకు గైర్హాజరైన విద్యార్థుల వివరాలు అందజేయాలని చెప్పారు. ప్రశ్న, జవాబు పత్రాలను ద్విచక్ర వాహనాలలో కాకుండాక్లోజ్డ్





వాహనాలలో భద్రత నడుమ తరలించాలని చెప్పారు. పరీక్ష కేంద్రాలలో నిరంతరాయ విద్యుత్ సరఫరా, సురక్షిత మంచినీరు ,అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమలులో ఉంచాలని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్షల ప్రశాంతంగా పకడ్బంధిగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాం కుమార్, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రెడ్డి, ఎంఈఓ లు ఏ.ఎం.ఓ తదితరులు పాల్గొన్నారు.

# మెదడు వాపు వ్యాధి మళ్లీ ప్రబలుతోంది

### సరైన సమయంలో వైద్యం అందించకపోతే ప్రమాదం

### యశోద ఆసుపత్రిలో అత్యాధునిక టెక్నాలజీతో వైద్య సేవలు

### యశోద ఆసుపత్రి కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ జి. వరుణ్ రెడ్డి

హనుమకొండ టౌన్ , ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్: మెదడువాపు వ్యాధి మళ్ళీ ప్రబలుతోంది ఈ వ్యాధికి సరైన సమయంలో గుర్తించి వైద్యం అందించటం ద్వారా రోగికి ఎలాంటి ప్రమాదం జరగకుండా కాపాడవచ్చు అని యశోద హాస్పిటల్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ జి. వరుణ్ రెడ్డి తెలిపారు. గురువారం హనుమకొండలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద ఆసుపత్రి మాట్లాడుతూ డాక్టర్ జి. వరుణ్ రెడ్డి మాట్లాడుతూ హెర్పిస్ సింప్లెక్స్ వైరస్ ద్వారా ఈ వ్యాధి సంక్రమిస్తుంది. తద్వారా వైరస్ సోకిన ప్రాంతమంతా బాగా వాయడంతో పాటు కొన్ని సందర్భాల్లో ఈ వాపు వెన్నెముకకు కూడా పాకవచ్చని ఆయన తెలిపారు. వైద్య పరిభాషలో మెనింజో ఎన్ సెఫిలిటిస్ అని పిలిచే ఈ జబ్బును సామాన్య భాషలో మెదడువాపుగా వ్యవహరిస్తారు. తల నొప్పి, మెడ కొయ్యబారడం మెడనొప్పి, జ్వరం, నిస్త్రాణ, ముక్కుకారడం, వాం తులు కావడం, కండరాల బలహీనత, మాట్లాడడానికి ఇబ్బంది, కాంతిని సహిం చలేకపోవడం, సరిగా ఆలోచించలేకపోవడం, మాట్లాడలేకపోవడం, విచిత్రంగా ప్రవర్తించడం లాంటివి మెదడువాపు వ్యాధి సోకిన వారికి సాధారణంగా కనిపిం చే లక్షణాలు అని అన్నారు. మెదడు వ్యాపు వ్యాధిని సరైన సమయంలో గుర్తించి వైద్యం అందించకపోతే రోగి ప్రాణాలకే ప్రమాదం అని ఆయన తెలిపారు. జ్వరం, తలనొప్పి, నిరంతరాయంగా ముక్కు కారడం, తుమ్ములు లక్షణాలతో ఉన్న ఓ యువకుడిని హైదరాబాద్, మలక్ పేట యశోదా ఆసుపత్రికి తీసుకొచ్చారు. బయట మరో ఆసుపత్రిలో చికిత్స చేసిన తర్వాత కూడా పరిస్థితిలో మార్పు లేకపోవడంతో ఈ యువకుడిని అతని బంధువులు యశోదా ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. ఆ యువకుడికి శ్వాస తీసుకోవడం కూడా ఇబ్బందిగా ఉండడంతో ముందుగా అతనికి ఆక్సిజెన్ అందించడం జరిగింది. అప్పటివరకూ జరిగిన చికిత్సను, వైద్య పరీక్షల రిపోర్టులను పరిశీలించిన



యశోదా వైద్య బృందం అతనికి ఉన్న సమస్యను వైరల్ మెనింజ్ సిఫలిటిస్ గా గుర్తించి దానికి తగిన చికిత్సను అందించడం జరిగింది. ఈ కేసులో రోగికి క్యాల్సిఫైడ్ గ్రాన్యులోమా ఉండడం దాని చుట్టూ వాచి ఉండడం మరో క్లిష్టతరమైన అంశం. బ్రెయిన్ ఇమేజింగ్ ద్వారా యశోదా వైద్య బృందం ఈ సమస్యను సకాలంలో గుర్తించగలగడం వల్ల మెదడు వాపుతో పాటుగా ఈ సమస్యకు కూడా సమాంతరంగా చికిత్స చెయ్యడం జరిగింది. యాంటీపెలిప్టిక్స్ ఇవ్వడంతో రోగికి తుమ్ములు ఆగాయి. ఈ విధంగా సకాలంలో సరైన చికిత్సను అందించడంవల్ల రోగి మెల్లగా కోలుకుని స్పృహలోకి వచ్చాడు అని తెలిపారు.నిపుణులైన యశోదా ఆసుపత్రి వైద్య బృందం సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు, యశోదా ఆసుపత్రి అందిస్తున్న అంతర్జాతీయ స్థాయి అత్యాధునికమైన వైద్య సేవలకు ఈ కేసు కూడా మరో చక్కటి ఉదాహరణ. హైదరాబాద్ మలక పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ చిదుర తెలిపారు.



## మంగపేటలో నేడు

## జిల్లా కలెక్టర్ చే ప్రత్యేక సమావేశం

మంగపేట, మార్చి 14, సూర్య (మేజర్ న్యూస్):మంగపేట మండల కేంద్రంలోని గంపోనిగూడెంలో గల రైతు వేదికలో నేడు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిచే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు మండల అభివృద్ధి అధికారి జి కృష్ణ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లోని మంచి నీటి సమస్యతో పాటు అభివృద్ధి పనులు గూర్చి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో మండల అధికారులు గ్రామాల్లోని ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు.

## భూ సమస్యల పరిష్కారంకై

## దరఖాస్తు చేసుకోవాలి

### ఎంఆర్ ఓ వీరస్వామి

మంగపేట, మార్చి 14, సూర్య(మేజర్ న్యూస్): ధరణి దరఖాస్తుల ప్రక్షాళనలో భాగంగా అపరిష్కృతంగా ఉన్న భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలని మంగపేట ఎంఆర్ ఓ వీరస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వాటిని పరిశీలించి రూల్స్ ప్రకారం చేయడం జరుగుతుందని అన్నారు. వాటి ప్రాసెసింగ్ కి నిర్దేశించిన రుజుము కన్న ఎక్కువగా మీసేవా నిర్వాహకులు తీసుకుంటే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



## ముస్లిం మహిళలకు కుట్టుమిషన్లు అందజేయాలి

### బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా

### మైనార్టీ సెల్ అధ్యక్షులు నయీముద్దీన్

హనుమకొండ టౌన్, మార్చి 14, మేజర్ న్యూస్ : ముస్లిం మహిళలకు ప్రభుత్వం తరపున కుట్టుమిషన్లు అందజేయాలని బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు నయీముద్దీన్ అన్నారు.గురువారం బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మైనారిటీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందని అన్నారు. మైనారిటీలకు లోన్లు, కుట్టుమిషన్లను సైతం అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. గత ఏడాది నవంబర్ నెలలో ఎన్నికలు రావడంతో కుట్టుమిషన్ల పంపిణీ , మైనార్టీ లోన్లు సైతం ఆగిపోయాయని వివరించారు. ముస్లిం మైనారిటీల పట్ల రేవంత్ రెడ్డి సర్కార్ కు చిత్తశుద్ధి ఉంటే కుట్టుమిషన్ల పంపిణీ చేసి లక్ష రూపాయల రుణాలను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న




లబ్ధిదారులకు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఫ్జల్, ఇస్మాయిల్, ఖలీల్, షకీల్, తస్లిమాఖాన్, అబ్దుల్ ఖాన్, తౌసిఫ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు అన్ని చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 14 ,మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి అన్నారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో మన ఊరు మనబడి కార్యక్రమం పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ జూన్ నుండి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి మార్పును తీసుకురావాలన్నారు. ఒక మండలాన్ని ఒక ఇంజనీరింగ్ శాఖ కు కేటాయించి సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకునేలా బాధ్యతలను అప్పగించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభం అయ్యే నాటికి ఏకరూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టించేందుకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా 70 శాతం, స్థానిక టైలర్ల ద్వారా 30 శాతం కుట్టించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియను పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పూర్తి చేస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఈవో డాక్టర్ అబ్దుల్ హై, డిఆర్డిఓ నాగ పద్మజ, మైనార్టీ వెల్ఫేర్ డిడి శ్రీను, ఎస్సీ వెల్ఫేర్ డిడి నిర్మల, బీసీ వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అలసత్వం వద్దు

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 14, మేజర్ న్యూస్: వ్యక్తిగత భద్రతా సిబ్బంది తమకు అప్పగించిన విధుల్లో అలసత్వం వహించవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన వ్యక్తిగత భద్రతా సిబ్బందికి మూడు రోజుల శిక్షణ తరగతులను సిపి అంబర్ కిషోర్ ఝా ప్రారంభించారు. ముందుగా వ్యక్తిగత భద్రతా సిబ్బంది నిర్వహించాల్సిన విధులతో పాటు పిఎస్ఓభద్రత కల్పిస్తున్న వ్యక్తులను శత్రవుల నుండి ఎలాంటి ప్రాణపాయం లేకుండా సురక్షితంగా పరి రక్షించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలపై సంబంధిత విభాగం అధికారులు వ్యక్తిగత భద్రతా సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వ్యక్తిగత భద్రతా సిబ్బందిగా విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. శత్రువులకు ఎలాంటి అవకాశం కల్పించిన భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలిపారు. ఇలాంటి ప్రమాదాల నివారణకై వ్యక్తి భద్రతా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా భద్రతా సిబ్బంది విఐపి భద్రత కల్పిస్తున్న సమయంలో అనుక్షణం పరిసరాలను పరిశీలించడంతో పాటు వేగంగా అనుమానస్పద వ్యక్తులను గుర్తించాల్సి ఉంటుందని తెలిపారు. విఐపి ప్రజల మధ్య సంచరించే సమయంలో విఐపికి ఏ విధమైన ప్రమాదం కలుగుతుందనే దానిపై భద్రతా సిబ్బంది ముందస్తు అంచాలను వేసుకోవాలన్నారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉంటే విఐపి లకు ఎలాంటి ప్రమాదం ఉండదని , భద్రతా సిబ్బంది అన్ని రకాల ఆయుధాలను వినియోగించడంలో నిష్ణాతులై ఉండాలన్నారు. సమావేశంలో అదనపు డిసిపిలు సురేష్ కుమార్, రవి, ఏసిపి లు అనంతయ్య, ఆర్ఐ లు స్పర్జన్ రాజ్, శ్రీధర్ , చంద్రశేఖర్, పోలీస్ సంఘం అధ్యక్షులు శోభన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






## కమ్యూనిస్టుల పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

**సీపీఐ లో పలు పార్టీల నుండి చేరికలు**

పరకాల ,మార్చి 14, సూర్య న్యూస్: కమ్యూనిస్టుల పోరాటాలతోనే సమస్యల పరిష్కారం సాధ్యమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం పలు పార్టీల నుండి దామెర మండలానికి చెందిన కార్యకర్తలు సీపీఐలో చేరగా వారికి సీపీఐ నాయకులు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హనుమకొండ బాల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా సమితి సభ్యులు కొట్టెపాక రవి అధ్యక్షత వహించగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదల తరుపున పోరాడేది కమ్యూనిస్టులే నని అన్నారు. బూర్జువా పార్టీలకు ఎన్నికలపుడే ప్రజలు గుర్తుకు వస్తారని, కానీ ఎర్రజెండా పార్టీలు నిరంతరం ప్రజల మధ్యనే ఉంటాయని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం వేలాది మందిని సమీకరించి భూపోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ దేనని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థినే గెలిపించకునేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా దామెర, ఆత్మకూరు కు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు అమ్మ సాంబయ్య, గంధం గట్టన్న, పోలేపాక కుమార్, దాడి రవన్న, శోభక్క, జయక్క, కాడబోయిన శ్రీనివాస్ , దయ్యాల రమేష్, నాగవెల్లి రామన్న, దురెటి సుభాష్ తదితరులు సీపీఐలో చేరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, నాయకులు జక్కు రాజు గౌడ్, కండె నర్సయ్య, ఏశబోయిన శ్రీనివాస్, దామెర మండల కార్యదర్శి అంబి సాంబయ్య, నాయకులు దండు భాస్కర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




# అధికారులు అంకిత భావంతో పని చేయాలి

**వేసవి దృష్ట్యా ప్రజలు త్రాగునీటి సమస్య ఎదుర్కోకుండా చర్యలు చేపట్టాలి**

**2 కోట్ల 14 లక్షల 80 వేల రూపాయల మంజూరి తీసుక వచ్చా: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

పరకాల, మార్చి 14, సూర్య న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారం లో ప్రభుత్వ అధికారులు అంకిత భావంతో పని చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల నియోజకవర్గ పరిధిలోని తహశీల్దార్లు, ఎంపిడిఓ , ఎంపిఓ, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవి దృష్ట్యా గ్రామాలలో నీటి ఎద్దడి నివారణకు చేపట్టాల్సిన చర్యల పై ఎమ్మెల్యే రేవూరి అధికారులతో సమీక్షించా రు. గ్రామాల వారిగా అభివృద్ధి పనులు జరిగిన తీరు గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను ప్రజా సమస్య లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ అధికారులు అంకిత భావంతో పని చేయాలన్నారు నిర్లక్ష్యం వహించవద్దని వచ్చే వేసవి దృష్ట్యా గ్రామా లలో ప్రజలు త్రాగు నీటి సమస్య ను ఎదుర్కోకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని ఇప్పటికే అందుకు అవసరమైన నిధులు 2 కోట్ల 14 లక్షల 80 వేల రూపాయలను మంజూరు చేయించినట్లు తెలిపారు. పనులు త్వరగా పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తీర్చాలని అధికారులను ఆదేశించారు. తాను బలంగా నమ్మేది అధికారులను మాత్రమేనని ఎగ్జిక్యూటివ్, లెజిస్లేటివ్ వ్యవస్థ సక్రమంగా పని చేసినప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని పేర్కొన్నారు. గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లు ప్రతి రోజు గ్రామాల్లో ఉండి ప్రజల ఇబ్బందులు తెలుసుకొ ని పరిష్కారం దిశగా ప్రయత్నిం చాలని నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదని చెప్పారు. అవసరమైతే శాఖా పరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే రేవూరి హెచ్చరించారు. సమావేశంలో తహశీల్దార్లు, ఎంపిడిఓ , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## రవాణ వ్యవస్థ దెబ్బతిన్న

# పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వం



### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

### కంఠాత్మాకూర్ వాగుపై 10 కోట్లతో ఫోర్ లైన్ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి

పరకాల, మార్చి 14, సూర్య న్యూస్: హనుమకొండ , పరకాల రెండు జాతీయ రహదారులు కలుపుతూ వెళ్లే రోడ్డు కంఠాత్మకూర్ వద్ద వర్షాకాలంలో రవాణ వ్యవస్థ దెబ్బతిని ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి అన్నారు. గురువారం పరకాల నుండి ఎర్రగట్టు గుట్ట రోడ్ కంఠాత్మకూర్ వాగు పై 10 కోట్ల తో ఫోర్ లైన్ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరాల క్రితం ఈ ప్రాంత ప్రజలు ఆందోళన చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. గత సంవ త్సరం 7 కోట్లతో డబుల్ లైన్ బ్రిడ్జి నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభం కూడా చేయలేదని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పరకాల ప్రాంత అభివృద్ధి కోసం కంఠాత్మకూర్ వాగు పై రాబోయే 50 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాగు పై ఫోర్ లైన్ హైలెవల్ బ్రిడ్జి అవసరమని గుర్తించి అధికారులతో చర్చించి అందుకు అవసరమయ్యే నిధులు 10 కోట్ల ను ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దృష్టికి, సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుక వెళ్లి మంజూరు తీసుక వచ్చినట్లు చెప్పారు. త్వరలో పనులు ప్రారంభించాలని ఆయన అధికారులను ఆదేశించారు. బ్రిడ్జి లేక అనేక మంది ప్రమాదాలకు గురైనారని పేర్కొన్నారు. మా చిరకాల కోరిక నెరవేరనున్నదని ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఫోర్ లైన్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు తీసుకొని వచ్చి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం పట్ల కంఠాత్మకూర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంబందిత అధికారులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# ఇంకా ఎంతకాలం ఎదురు చూడాలి

### పరిహారం చెల్లించకుంటే ఓ.సి 2 పనులను అడ్డుకుంటాం

### అధికారుల దాటవేత ధోరణి సరైంది కాదు

### సింగరేణి జిఎం కార్యాలయాన్ని ముట్టడించిన భూ నిర్వాసితులు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 14 మేజర్ న్యూస్: ఓసి 2 పరిహారం కోసం ఇంకా ఎంతకాలం ఎదురు చూడాలని సంవత్సరాల తరబడి అధికారుల దాటవేత ధోరణి సరైంది కాదని భూ నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం భూపాలపల్లి సింగరేణి జిఎం కార్యాలయాన్ని ఓసి 2 భూనిర్వాసితులు ముట్టడించారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఓపెన్ కాస్ట్ 2 కోసం నష్టపోయిన భూములకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఫకీర్ గడ్డ, ఆకుదారి వాడ రైతులు జిల్లా కేంద్రంలోని సింగరేణి జిఎం ఆఫీస్ ను ముట్టడించి ఆందోళన చేపట్టారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 2015 సెప్టెంబర్ లో సింగరేణి యాజమాన్యం గడ్డిగాని పల్లి, ఫకీర్ గడ్డ, ఆకుదారి వాడ రైతులతో ప్రజాభిప్రాయ సేకరణ చేయగా తమకు పునరావాసం కల్పించి ఇండ్లు నిర్మించాలని కోరడం జరిగిందని. దానికి అంగీకరించిన సింగరేణి యాజమాన్యం పునరావాసం కల్పించకపోవడంతో మొదటి దఫ 8 రోజులు, రెండవ దఫా 30 రోజులు ఓసి 2 బంద్ చేసామన్నారు దాంతో దిగివచ్చిన సింగరేణి యాజమాన్యం నాటి కలెక్టర్ మిశ్రా రైతులతో చర్చలు జరిపి మూడు నెలల్లో నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారని కానీ ఇంతవరకు రైతులకు



ఎలాంటి నష్టపరిహారం చెల్లించకపోవడంతో గురువారం సింగరేణి జి.ఎం కార్యాలయాన్ని ముట్టడించడం జరిగిందన్నారు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని లేనియెడల ఓసి 2 ను బందు చేస్తామని సింగరేణి జిఎం బళ్లారి శ్రీనివాసరావు ను కలిసి చెప్పడంతో స్థానిక ఎమ్మెల్యేను కలెక్టర్ ను సంప్రదించి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నిర్వాసితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు బుర్ర రమేష్ గౌడ్, బుర్ర రాజయ్య, కోలా రాయమల్లు,భీమనపల్లి మహేందర్,బుర్ర అనిల్,విస్లావత్ తిరుపతి నాయక్, హతిరాం నాయక్, ఎండి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.





## నగర ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ టౌన్, మార్చి 14, మేజర్ న్యూస్: నగర ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం హన్మకొండ 57 వ డివిజన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హన్మకొండ 57వ డివిజన్ లో గాంధీ నగర్ నుండి అశోక కాలనీ వరకు 7 లక్షల నిధులతో సిసి రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుబడిందని అన్నారు. వారు కేవలం ప్రచారా ఆర్భాటాలకె తప్ప అభివృద్ధి జరగలేదని అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బంక సతీష్ యాదవ్, కార్పొరేటర్ నల్ల స్వరూప సుధాకర్ రెడ్డి , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, సీనియర్ నాయకులు మండల సమ్మయ్య, కాలనీ వాసులు తదితురాలు

## బిఅర్ఎస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను మర్యాద పూర్వకంగా కలిసిన మండల నాయకులు



వేలేరు మార్చి 14 సూర్య న్యూస్ : వరంగల్ పార్లమెంటు నుంచి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించబడిన డాక్టర్ కడియం కావ్య ను శాలువ తో సత్కరించి మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వేలేరు మండల జడ్పీటీసీ చాడ సరిత-విజేందర్ రెడ్డి ,వేలేరు మండల అధ్యక్షులు మరిజె నర్సింగ రావు, వైస్ ఎంపీపీ అంగోత్ సంపత్,మాజి మండల సర్పంచ్ ల ఫోరమ్ కాయిత మాధవరెడ్డి, మాజి సర్పంచ్ గోదల రాజిరెడ్డి,ఎంపీటీసీ బాలే వెంకటేశ్వర్లు, మండల కో ఆప్షన్ జానీ, మండల ముఖ్య నాయకులు పార్టీ కార్యకర్తలు ప్రతినిధులు పాల్గొనడం జరిగింది..

## ఉప్పరపల్లిలో కుంగిన కల్వర్టు...!

### ప్రధాన రహదారి పై ఏర్పడిన గుంత పట్టించుకోని ఆర్అండ్ బి అధికారులు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలం లోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రధాన రహదారి పై ఉన్న కల్వర్టు కుంగిపోయింది. గ్రామపంచాయతీ సమీపంలో ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టుకు మధ్యలో గుంత పడింది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. చెన్నారావుపేట నుండి ఉప్పరపల్లి గ్రామం మీదుగా మచ్చాపురం వరకు గత కొద్ది రోజులుగా డబుల్ రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. కల్వర్టు కుంగిపోయి గుంత ఏర్పడిన సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు, రోడ్డు కాంట్రాక్టర్ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వెంటనే రోడ్డు పనులలో భాగంగా నూతన కల్వర్టును నిర్మించి మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు, వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

# అభివృద్ధి పనులు శంకుస్థాపన

### రాబోయే ఎండ కాలంలో తాగు నీటి సమస్య పై ముందస్తు చర్యలు

### రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



భీమదేవరపల్లి మార్చి 14 (సూర్య మేజర్ న్యూస్) పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ . గురువారం మండలంలోని ఎంపీడీవో కార్యాల యం వద్ద ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పిడబ్ల్యుడి రోడ్డు నుండి భీమదేవరపల్లి 5 కోట్ల నిధులతో రోడ్లు వెడల్పు చేయడానికి ,మిషన్ భగీరథ విభాగం (గ్రామీణ నీటి సరఫరా శాఖ నుండి ) భీమదేవరపల్లి మండలం లో పనులకు 35 లక్షల తో అగమెంటేషన్ ఆఫ్ పిడబ్ల్యూఎస్ స్కీమ్ పనులకు ,మండలంలోని 6 పనులకు ఓపెన్ జిమ్ లకు 30 లక్షల నిధులతో ,తెలంగాణ విద్యా మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ నుండి 7 చోట్ల వంట గది నిర్మాణాలకు 28 లక్షల నిధులతో శంఖు స్థాపన మంత్రి చేతుల మీదుగా చేశారు. అదేవిధంగా మండలంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగామంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భీమదేవరపల్లి మండలంలో తాగు నీటికి సంబంధించిన సమస్యలు , పాఠశాలలో కిచెన్ షేడ్స్ , టాయిలెట్స్ నిర్మాణాలకు శంఖుస్థాపన చేశామన్నారు. రాబోయే ఎండ కాలంలో తాగు నీటి సమస్య ఉండద్దని ముందస్తు చర్యలు చేపట్టాలని,శంఖు స్థాపన చేసుకున్న పనులు త్వరగా పూర్తి చేసుకోవాలి ,వచ్చే విద్యా సంవత్సరం లోపు పాఠశాలలో ఏన్ని సమస్యలు ఉన్న పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు .మీ దగ్గర ఏ సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురండి..నేను ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటా,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మహిళలు ఉచిత ప్రయాణం అందిస్తున్నాం,ఇప్పటి వరకూ 25 కోట్ల మంది మహిళలు బస్సు ప్రయాణం చేశారన్నారు.మీ ఎమ్మెల్యే ఎవరు అని చెబితే మీకు గౌరవం దక్కేలా చేస్తా అని చెప్పా ,చేస్తున్న.తెలంగాణ కోసం ఆనాడు సీమాంధ్ర ఎంపీలతో కొట్లడా,ఈనాడు రాష్ట్రంలో ఏ సమస్యలు ఉన్న పరిష్కరిస్తున్నం .500 కే గ్యాస్ అందిస్తున్నాం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. మొన్ననే ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించుకున్నం, త్వరలో కొత్తగా రేషన్ కారడ్స్ అందిస్తున్నాం.మీ అందరి ఆశీర్వచనంతో ఎమ్మెల్యే అయ్యా.హుస్నాబాద్ నియోజకవర్గం అయిన తరువాత మొదటి సారి మీకు మంత్రి అయ్యాను. హుస్నాబాద్ నుండి ఎవరు వచ్చిన ముందు వాళ్ళు కలిసిన తరువాతనే వేరే వాళ్ళని కలుస్తున్న . మీసమస్యలు పరిష్కరించడమే నా ప్రధాన ధ్యేయం..2013 లో ఉన్న ఆర్టీసి వాళ్ళకి 280 కోట్ల బాండ్స్ ఇచ్చాం.ఆర్టీసి ఉద్యోగులకు 21 శాతం పీఆర్సీ ఇచ్చాం.కొత్త బస్సులు తీసుకొస్తున్నం.కొత్తగా ఉద్యోగ నియామకాలు చేపడుతున్నాం.ఒక సోదరుడిగా మీకు ఏ సమస్య ఉన్న అందులో భాగస్వామిని అవుతా. రైతులకు నీళ్ల ఇబ్బందులు ఉన్నాయి.. వాటి సమస్య పరిష్కరిస్తా .ఈ మండలంలో గౌరవెళ్ళి నుండి నీళ్ళు రావాలి.. గౌరవెళ్ళీ కి కాలువలు లేవు .గౌరవేల్లి కాలువలు ఇటు కూడా తీసుకొస్తాం.ప్రభుత్వం గౌరవెళ్ళి ప్రాజెక్ట్ కి ప్రాధాన్యత కల్పించింది..మీకు గౌరవెళ్ళీ ద్వారా నీళ్ళు ఇవ్వటమే నా లక్ష్యం అని ఈకార్యక్రమంలో పాల్గొన్న హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ , జడ్పిటిసి వంగ రవీందర్,ఎంపిటిసి లు , ఇతర శాఖల ఉన్నతాధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# రైతులకు సాగునీటి తిప్పలు

మరిపెడ,మార్చి 14,మేజర్ న్యూస్(సూర్య):సరైన వర్షపాతం నమోదు కాకపోవటం, గోదావరి జలాలు సరైన సమయానికి అందకపోవటం వెరసి సాగునీటికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఏటా యాసంగి సమయంలో పంటకు సరిపడ నీరు అందే పరిస్థితులు ఉన్నా ఈ ఏడాది మాత్రం పూర్తిగా అన్ని చెరువులు, వాగుల్లో నీరు తగ్గిపోయింది. ప్రధానంగా మరిపెడ మండలంలోని ఆకేరు వాగు పరివాహకంలోని అన్ని చెక్ డాంలు దాదాపు ఖాళీ అయ్యాయి. దీంతో ఏటికి ఇరువైపుల ఉన్న గ్రామాల్లో వేసిన వరి పూర్తిగా పొట్టకు వచ్చింది. ఈ దశలో మరో 20 నుంచి 30 రోజులు వరి చేలకు నీరందిస్తే పంట చేతికొస్తుంది. కానీ ఈ దశలో సాగునీరందక పోలాలు ఎండిపోయే దశకు చేరుకుంటున్నాయి.

## ప్రత్యామ్నాయం కోసం రైతుల తిప్పలు..

మరిపెడ మండలంలోని ఆకేరు నదీ పరివాహకమైన బీచ్ రాజ్ పల్లి, పురుషోత్తమయాగూడెం, ఉల్లేపల్లి, భూక్యతండా, తండ ధర్మారం, బాలిని ధర్మారం ఇలా పలు తండాలు వాగు ఒడ్డున ఉన్నాయి. ఈ గ్రామాల్లోని రైతులకు వాగులోని చెక్ డాంల ద్వారా నీరందేది కానీ ఈ ఏడాది అవి పూర్తిగా ఎండి పోవటంతో రైతులకు తిప్పలు తప్పటం లేదు. పంటలు ఎండుతుండటంతో చేసేదిలేక రైతులు ప్రత్యామ్నాయం కోసం ఆకేరు వాగులో ఎక్స్ కవేటర్ల సహాయంతో నీటి గుంతలు తవ్వుతున్నారు. వాటి సహయంతో నైనా చివరి దశ వరికి నీరందించి పంటను కాపాడుకునేందుకు తాపత్రయ పడుతున్నారు.

## గోదావరి నీరందకేనా..



ప్రతి ఏటా రెండు దఫాలుగా ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా గత పాలకులు చెరువులు కుంటలు నింపటం జరిగింది. మరిపెడ మండలానికి అవసరమైన 41టీఎంసీల నీటిని కాలువల ద్వారా చెరువులకు, అటునుంచి ఏటిలోని చెక్ డాంలలోకి మళ్లించే వారు. కానీ ఈ ఏడాది మేడిగడ్డ కుంగి పోవటంతో నీటి పారుదలకు చెక్ పడింది. ప్రాజెక్టు కుంగిన సమయంలో నీరు ఉన్నప్పటికి గత ప్రభుత్వం నిటినీ లిఫ్ట్ చేయకుండా కిందకి వదిలేయటంతో ఈ సారి తీవ్ర సాగు నీటి ఇబ్బందులు తలెత్తాయి.ఒక విధంగా గోదావరి బెసిన్ పూర్తిగా ఎండిపోయే దశకు చేరుకుంది. డోర్నకల్ నియోజకవర్గానికి మరిపెడ మండలానికి ప్రధానంగా సాగు నీరు ఎస్సారెస్పీ కెనాల్ ద్వారానే అందుతుంది. కానీ మేడిగడ్డ లోపం వల్ల ఈ సారి వారబంధీ పద్ధతిన నీటిని విడుదల చేయటంతో చివరి ఆయకట్టు వరకు నీరే రాని పరిస్థితి నెలకొంది. తద్వార వేల ఎకరాల్లోపంటలు ఎండిపోయే దశకుచే రుకున్నాయి. దీంతో పెట్టుబడి పెట్టిన రైతులు తమ ను ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## ఏటిలో నీరులేక గుంత తవ్విస్తున్నా..

నాకు రెండెకరాల పొలం ఉంది. ప్రతి ఏటా వరి సాగు చేస్తున్నాను. ఈ యాసంగిలోనూ రెండెకరాలు సాగు చేశా.చివరి నెల రోజులు సాగు నీరు అందక ఇబ్బంది పడుతున్నా.. వాగు పూర్తిగా ఎండి పోవటంతో సాగు నీటి గుంతలు తోడి వాటి ద్వారా పొట్టకొచ్చిన పొలానికి నీరు పెడుతున్నా. ప్రభుత్వం సాగు నీటి కటకటను తీర్చాలి. – తేజవత్ బొద్య నాయక్

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



హనుమకొండ టౌన్, మార్చి 14, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై హన్మకొండ 10 వ డివిజన్లో సుమారు 200 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.హన్మకొండ 10 వ డివిజన్ నుండి పద్మాక్షి కాలానికి వడ్డెర వాడలో నేడు బొంత రమేష్ అతని అనుచరులు సుమారు 200 కాంగ్రెస్ చేరారు. పార్టీలో చేరిన వారికి రాజేందర్ రెడ్డి పార్టీ కండువా కమిటీ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లలో కానీ పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు నెలలలో సాధించాం మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్, పేదల ఇండ్లకి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మూడు నెలల్లో 30 వేళా ఉద్యోగాల భర్తీ, మెగా డిఎస్సి కి 11 వేళా పోస్టులతో నోటిఫికేషన్, 563 పోస్టులతో గ్రూప్ -1 నోటిఫికేషన్, ఆడబిడ్డలకు ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం , ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయలకు పెంచిందని వివరించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో అమలుకు నోచుకోని ఎన్నో హామీలు ఇచ్చి విస్మరించింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఏమయితే చెప్పిందో ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలు అమలు చేసి చూపించిందని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారిలో బొంత విష్ణు, బొంత రాజు, బొంతు పాపయ్, బొంతు వినయ్, ఎల్లమ్మ, రాములమ్మ, సాలమ్మ, కె, రాజేష్, వినయ్, మహేష్, కట్ల రఘు తో



పాటు బిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎస్, కుమార్ యాదవ్, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు,చీకటి ఆనంద్, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, నసీం జహాన్, కానుగంటి శేఖర్, మాడిశెట్టి సతీష్, మొహమ్మద్ జాఫర్, తోట పవన్, సయిండ్ల శ్రీకాంత్ సీనియర్ నాయకులు, హనుమాన్ దేవాలయం కమిటీ సభ్యులు తోట కనకరములు, అంబటి కుమారస్వామి, పోలు లక్ష్మణ్, కనుకుంట్ల రవి కుమార్, శ్రీమన్నారాయణ, బొల్లం అశోక్, బండారి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 15 నుండి ఒంటి పూట బడులు సంపూర్ణంగా నిర్వహించాలి

### టిపిటిఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునిల్ కుమార్



హనుమకొండ టౌన్, మార్చి14, మేజర్ న్యూస్ : తీవ్రమైన ఎండలుతో ఉష్ణోగ్రతలు ఉన్న దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన విద్యాశాఖ జీ వో నిబంధనల మేరకు ఈనెల15 నుండి అన్ని ప్రైవేట్ పాఠశాలలో ఖచ్చితంగా ఒంటిపూట బడులు నిర్వహించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సునిల్ కుమార్ అన్నారు. గురువారం హనుమకొండలో నిర్వహించిన సమావేశంలో సునిల్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఫిబ్రవరి నుండే విపరీతమైన ఎండ తీవత్ర ఉన్న కారణంగా విద్యాశాఖ నిబంధనలు ఏ విధంగా ఉన్నాయో అదేవిధంగా మార్చి 15 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించాలి అని అన్నారు. విద్యార్థులకు వేసవికాలంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చల్లని నీరు ,ఫ్యాన్ వసతులు ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థుల కు వడదెబ్బ, తగలకుండ, డీహైడ్రేషన్ లాంటివి జరగకుండా సంబంధిత యాజమాన్యాలు తగు చర్యలు తీసుకోవాలని అయన అన్నారు .విద్యార్థులకు మాత్రమే సెలవు ఇచ్చి ఉపాధ్యాయులను క్యాంపెనింగ్ పేరుతో ఎండలో తిప్పి, హింసించే ప్రైవేటు విద్యా సంస్థల పైన యజమాన్యాల పైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ నాయకులు అనిల్,సల్మాన్,అశోక్, కృష్ణారెడ్డి ,స్రవంతి,పవన్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ సుధాకర్ రావు మృతికి శ్రద్ధాంజలి ఘటించిన మండల పార్టీ నాయకులు

తొర్రూర్ మార్చ్ 14 మేజర్ న్యూస్ (సూర్య ): తొర్రూర్ భారత రాష్ట్ర సమితి మండల పార్టీ ఆఫీసులో పూర్వ చెన్నూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నెమరు. గొమ్ముల. డాక్టర్ సుధాకర్ రావు అకాల మరణం తీరని లోటని తొర్రూర్ మండల భారత రాష్ట్ర సమితి నాయకులు అన్నారు. డాక్టర్ సుధాకర్ రావు వైద్య వృత్తిలో రాజకీయాలలో తనదైన ముద్రను వేసుకొని తొర్రూర్ మండలం తో అనుబంధం ఉన్న నాయకుడు. తొర్రూర్ మండలంలో వైద్య పరంగా ఎవరికైనా తనదైన సహాయం చేసేవారు. గత తెలంగాణ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్గా పని చేసినారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో రాజకీయాలలో కలిసి పని చేసినారు. డాక్టర్ సుధాకర్ రావు మృతి తీరని లోటని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. తొర్రూర్ మండల పార్టీ నాయకులు తొర్రూర్ బి.ఆర్.యస్ నాయకులు కర్నే.సోమయ్య మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు తొర్రూర్ జడ్పిటిసి మహబూబాబాద్ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ మండల కమిటీ పట్టణ కమిటీ కుర్ర శ్రీనివాస్, జై సింగ్, మండల నాయకులు. తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేసినారు. సుధాకరా మృతి భారత రాష్ట్ర సమితికి తీరని లోటు అని అన్నారు.



## ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

జనగామ అర్బన్ , మార్చి14, సూర్య న్యూస్: ధరణి క్రింద స్వీకరించిన పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం పై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జనగామ డివిజన్లో 3173 ఘన్పూర్ డివిజన్లో 1184 మొత్తంగా 4357 దరఖాస్తులు ఉండగా జనగామలో 2384 గన్ పూర్ లో 1059 దరఖాస్తులు పరిశీలించడం జరిగిందని వివరించారు.మిగిలిన 914 దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ అధికారులు ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని నివేదికలు అందజేయాలన్నారు సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నీ స్వయంగా పరిశీలన చేయాలని కోర్టు కేసులను కూడా పరిగణన లోకి తీసుకోవాలని తాసిల్దార్ ద్వారా అందిన నివేదికను ఆర్డీవోలు పరిశీలించి తుది నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జనగామ , ఘనపూర్ ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న ,తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్ డీఈఈ కలిసిన కాంగ్రెస్ నాయకులు



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): నూతనంగా వచ్చిన నర్సంపేట సబ్ డివిజన్ పిఆర్ డీఈఈ శ్రీనివాసరావుని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించిన వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, తాజా మాజీ గుంటూరు పల్లె సర్పంచ్ కర్నాటి పార్వతమ్మ, ముగ్ధంపురం ఎంపీటీసీ చీకటి స్వరూప ఓదయ్య గౌడ్, మండల పిఆర్ ఏఈ శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లకొండ రమేష్, రాయపూరి కుమారస్వామి, అర్చన పెల్లి సంతోష్ రావు, వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్ తదితరులు ఉన్నారు.

## నూతన వదువరులను ఆశిర్వదించిన మాజీ ఎంపీపీ

### తక్కలపల్లి రవీందర్ రావు



ఖానాపూర్ మర్చి 14, సూర్య న్యూస్ : ఖానాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూరపాటి.వీరన్న పద్మ కుమారుడు రాకేష్ అభినయ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ తక్కలపల్లి.రవీందర్ రావు ,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల.బిక్షం రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు కామని శంకర్ , గంద్రతీ.శ్రీనివాస్,కామని ప్రకాష్,తోట ఉపేందర్ ఎంపీటీసీ బీక్కి మురళి,గంద్రతీ రవి ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లకు జిపిఎస్ పెట్టాలి



జనగామ అర్బన్, మార్చి 14, సూర్య న్యూస్: ఇసుక ట్రాక్టర్లకు జిపిఎస్ ఏర్పాటు చేయాలని తద్వారా ఇసుక అక్రమ రవాణాను అరికట్టవచ్చునని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.గురువారం చెన్నూరు రిజర్వాయర్ కు కావలసిన ఇసుక మంజూరీకై జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో పాల్గొని సంబంధిత అధికారులతో పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు జిపిఎస్ వినియోగించాలన్నారు. దేవరుప్పల మండలం రంభోజి గూడెం వద్ద చెన్నూరు రిజర్వాయర్ నిర్మాణ పనులకు ఇసుక కేటాయింపులకు గాను చర్యలు తీసుకోవాలని మైనింగ్ అధికారులను ఆదేశించారు.ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు తనిఖీలు చేపట్టాలన్నారు. అవసరమైతే పెనాల్టీలు విధించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్ , ఏడి మైన్స్ జగన్మోహన్ రెడ్డి గ్రౌండ్ వాటర్ అధికారి శ్రీనివాసరావు ఇరిగేషన్ ఈఈ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారిగా భాద్యతలు స్వీకరించిన

### - డా.బి .కళావతి బాయి

మహబూబాబాద్, టౌన్, మార్చి14, మేజర్ న్యూస్ (సూర్య): మహబూ బాబాద్ జిల్లా నూతన జిల్లా వైద్యాధికారిగా డా.బి .కళావతి బాయి గురువారం భాద్యతలు చేపట్టిన అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.





## నూతన పైపు లైన్ నిర్మాణ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

వేలేరు. మార్చి 14సూర్య న్యూస్: మండలకేంద్రంలోని పోచమ్మ కాలనీలో కలెక్టర్ స్పెషల్ గ్రాంట్ 4 లక్ష రూపాయల పైపులైను స్టేషన్ ఘన్పూర్ ఇంచార్జి సింగపురం ఇందిర సాంక్షన్ ఇప్పించడం జరిగింది. ఎండకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ పైపులైన్ సాంక్షన్ చేసినందుకు పోచమ్మ కాలని ప్రజలు ఇందిరాకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నూతన వాటర్ పైప్ లైన్ అభివృద్ధి కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అద్యక్షులు కత్తి సంపత్,గ్రామశాఖ అద్యక్షులు కారంశీనువాస్ రెడ్డిఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వేలేరు మండలగ్రామం అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి అని, కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని, వీలైనంత త్వరలో అనేక రంగాల్లో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పిన్నింటి తిరుపతి రెడ్డి, మాజీ వార్డు మెంబర్ బైరి అనిల్, మాజీ ఉపసర్పంచ్ మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షులు సద్దాంహుస్సేన్ మాజీ ఎంపీపీ బుచ్చి రెడ్డి మాజీగ్రామశాఖ అద్యక్షులు జుర్రు సంపత్,గ్రామ యూత్ కాంగ్రెస్ అద్యక్షులు ఇట్టబోయిన భరత్,ఉపాధ్యక్షులు అక్కలప్రశాంత్, రణధీర్ రెడ్డి, మహేందర్ సూత్రపు కొంరయ్య శ్రీకాంత్ పాషా కాలని వాసులు కార్యకర్తలు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాలతోనే ఉన్నత స్థానం

### ఇటుకాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో పూలే గ్రంథాలయం ఏర్పాటు



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని ఇటుకాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి వారోత్సవాన్ని పురస్కరించుకొని లీడ్ చిల్డ్రన్ లైబ్రరీ, గ్రామస్తుల సహకారంతో పూలే గ్రంథాలయాన్ని గురువారం ఏర్పాటు చేశారు.పట్టణానికి చెందిన లీడ్ చిల్డ్రన్ గ్రంథాలయ వ్యవస్థాపకులు కాసుల రవి కుమార్, జెడ్పిఎస్ఎస్ ఇటుకాలపల్లి మొదటి బ్యాచ్ టాపర్ నాంపల్లి మురళీధర్ ముఖ్య అతిథులుగా హాజరై దాతల సహకారంతో నిర్మించిన గదులలో వీరి చేతుల మీదుగా లైబ్రరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ముఖ్య అతిథి మురళీధర్ మాట్లాడుతూ రానున్న పదో తరగతి పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలని, విద్యార్థులు హార్డ్ వర్క్ మాత్రమే కాకుండా స్మార్ట్ వర్క్ పై కూడా దృష్టి పెట్టాలన్నారు. ఎలాంటి గడ్డు పరిస్థితులు ఎదురైనా తట్టుకోవాలని, క్షణికావేశాలకు లోనుకాకుండా బాధ్యతగా నడుచుకోవాలని సూచించారు. లీడ్ లైబ్రరీ వ్యవస్థాపకులు రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎవరైనా గొప్ప స్థానానికి చేరుకున్నారంటే వారంతా మంచి పాఠకులై ఉంటారన్నారు. అందరూ చిప్కో ఉద్యమస్ఫూర్తితో హగ్ ఏ బుక్ అని సెల్ ఫోన్లు కాకుండా పుస్తకాలను ఉపయోగించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్ , సుధాకర్, ,ప్రభాకర్, కుమారస్వామి, రవీందర్,రఘుపతి,రాములు,మహేందర్,శ్రీనివాస్ ,రత్నమాల, తాజొద్దిన్ లు పాల్గొన్నారు.




## ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ విద్యార్థినిలకు షీటీంపై అవగాహన కార్యక్రమం

మహబూబాబాద్, టౌన్, మార్చి14, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసరంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ మహబూబాబాద్ భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం - వరంగల్, తెలంగాణ జిల్లా స్థాయి నిబొరహుడ్ యూత్ పార్లమెంట్- 2024 కార్యక్రమంలో భాగంగా గురువారం ఈ షీ టీం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు షీ టీం ఎస్సు సునంద షీ టీం గురించి వివరిస్తూ మహిళలకు సురక్షితమైన వాతావరణాన్ని అందించాలనే దృక్పథంతో 2014 అక్టోబర్ 24న ఏడిజిపి స్వాతి లాక్రా మహిళా భద్రతా విభాగానికి ఇంచార్జిగా



మన రాష్ట్రంలో షీటీమ్లను స్థాపించారని. కొత్త జిల్లాల విభజన తర్వాత 2016 డిసెంబర్ 22న మహబూబాబాద్ లో షీటీం ప్రారంభమైందని దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100, షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినపుడు మౌనంగా భరించకుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకొవాలని అన్నారు. ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని సోషల్ మీడియా ను వాడుతున్న వారు వాటి పరిధి ని తెలుసు కోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని, ఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్, సైబర్ క్రైమ్ కు గురి అయితే తక్షణమేషీ టీమ్ కానీ, పోలీసులకు కానీ సంప్రదించాలని కోరారు. షీ టీం ను సంప్రదించడానికి క్యూఆర్ కోడ్ విధానాన్ని ఫేస్ బుక్, ట్విట్టర్ ఇంస్టాగ్రామ్ ఉపయోగించుకోవాలని, అలాగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చునని . ఇంకా మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ మరియు సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు,1930 మరియు ఫోక్సో చట్టాల గురించి బాల్య గురించి 200 మందివిద్యార్థినిలకు అవగాహన కల్పించడం ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వచ్చారని. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో, ఇతరులకు గాని షేర్ చేయొద్దని అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుందని, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని కోరారు. షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క




వివరాలు గొప్యంగా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935, 7901142009 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో చైల్ వెల్ఫేర్ కమిటీ వరంగల్ డిస్టిక్ సభ్యులు, మహబూబాబాద్ చైల్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ వారి యొక్క అధ్యాపక సిబ్బంది, షీ టీం ఏఎస్ఐ ఆనందం మరియు షీ టీం సిబ్బంది రమేష్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.